క్లుప్తంగా

బ్రహ్మోత్సవాలకు ముస్తాబు



రామలింగేశ్వర స్వామి ఆలయం

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని రేబర్తి గ్రామంలో అతిప్రాచీన శ్రీరామలింగేశ్వర ఆలయం బ్రహ్మోత్సవాలకు సిద్ధమైంది. ఈనెల 15 నుంచి 25 వరకు కొనసాగనున్న వేడుకలకు ఆలయ బాధ్యులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయాన్ని రంగులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఉత్సవాల్లో భాగంగా 15న ఆలయం చుట్టూ ఎడ్ల బండ్లు తిరుగుట, ఆలయం నుంచి గ్రామం చుట్టూ ప్రభ బండ్ల ఊరేగింపు, 25న భ్రమరాంబిక సహిత రామలింగేశ్వరస్వామి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు సర్పంచ్ నాంపల్లి సవిత తెలిపారు. కల్యాణం అనంతరం స్వామి వారి రథోత్సవం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

కమనీయం.. గోదాకల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

వర్గల్(గజ్వేల్): వర్గల్ మండల కేంద్రం శ్రీవేణుగోపాల ఆలయంలో శుక్రవారం గోదా రంగనాయకుల కల్యాణం కనులపండువగా జరిగింది. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా ఉదయం 11 గంటలకు ప్రత్యేకంగా అలంకరించిన కల్యాణ వేదికపై రంగానాయక స్వామివారు, గోదాదేవి అమ్మవారు ఆసీనులయ్యారు. ఆలయ అర్చకులు మురళీధరాచారి ఆధ్వర్యంలో కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారికి కట్నకానుకలు సమర్పించిన అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఆలయ కమిటీ నియామకం

హుస్నాబాద్: పట్టణంలో అయ్యప్ప స్వామి ఆలయ నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆకుల వెంకట్, గౌరవ అధ్యక్షుడు సుద్దాల చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా కొండ్లె సంపత్, చిత్తారి హనుమయ్య, అనుమాండ్ల బుచ్చిరెడ్డి, కొత్తపల్లి అశోక్, బింగి సంపత్, ప్రధాన కార్యదర్శి కేడిక సురేందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు వెనిశెట్టి శివప్రసాద్, వెల్దండి భాస్కర్, ఎర్రబోజు శివరాం, కూతాటి విజయభాస్కర్, వాల నవీన్‌రావు, కోశాధికారి వడ్డెపల్లి వెంకటరమణ, ప్రచార కార్యదర్శులు దాసరి ప్రవీణ్‌కుమార్, ఇరువాల శ్రీనాథ్, దుబాల శ్రీనివాస్, శ్రీమంతుల నరేందర్, కందుకూరి సదానందచారి, మాటూరి ప్రేమ్‌ను ఎన్నుకున్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నంగునూరు(సిద్దిపేట): ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకునేందుకు వారంలో ఒక రోజు డ్రైడేగా పాటించాలని సర్పంచ్‌ల ఫోరం మండల ఉపాధ్యక్షుడు తిప్పని రమేశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో డ్రైడే నిర్వహించి వీధులను శుభ్రం చేయించారు. గట్లమల్యాలలో పారిశుధ్యంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ



వృద్ధురాలికి దుప్పటి అందిస్తున్న దృశ్యం

సిద్దిపేటజోన్: ఎవరూ లేక నిరాశ్రయులుగా మారిన పలువురికి ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభాకర్ వర్మ శుక్రవారం దుప్పట్లను అందజేశారు. పాత, కొత్త బస్‌స్టాండ్, ఆలయాల వద్ద ఉన్న పలువురిని గుర్తించి చలి నుంచి రక్షణ కోసం దుప్పట్లను అందించినట్లు తెలిపారు.

చైనా మాంజాను వాడొద్దు

దుబ్బాక: సంక్రాంతి పండగ సందర్భంగా పతంగులతో పాటు పక్షులను ఎగరనిద్దామని, చైనా మాంజాను నిషేధిద్దామని ఎస్‌ఐ మహేందర్ అన్నారు. మండల ప్రజలకు సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలు గాలి పటాలు ఎగురవేసేటప్పుడు పెద్దలు జాగ్రత్తలు తీసుకోవాలని, చైనా మాంజాను నిషేధించాలని కోరారు.

మోడల్ ప్రవేశాలకు వేళాయె

- ప్రారంభమైన ఆన్‌లైన్ దరఖాస్తులు
- ఫిబ్రవరి 15 వరకు గడువు
- ఏప్రిల్ 16న పరీక్ష
- జిల్లా వ్యాప్తంగా 14 పాఠశాలలు



లచ్చపేట ఆదర్శ పాఠశాల

దుబ్బాక: కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా అన్ని ప్రమాణాలతో విద్యనందిస్తున్న తెలంగాణ మోడల్ స్కూల్స్ 2023–24 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది. వేలకు వేలు ఫీజులు కట్టలేని పేద విద్యార్థులకు మోడల్ స్కూల్స్ ఒక చక్కని అవకాశం. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ఆంగ్ల మాధ్యమ బోధన అందిస్తూ ఫలితాల్లో ప్రైవేట్ పాఠశాలలకు పోటీనిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఏటా ఇందులో చదివే విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. పరిమిత సీట్లు ఉండే మోడల్ స్కూళ్లలో ఎంపిక పరీక్ష ద్వారా 6వ తరగతిలో ప్రవేశాలు కల్పిస్తోంది. కాగా జనవరి 10 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమయ్యాయి.

జిల్లా వ్యాప్తంగా..

సిద్దిపేట జిల్లాలో మొత్తం 14 ఆదర్శ పాఠశాలలు ఉన్నాయి. ఒక్కో పాఠశాలలో 6వ తరగతిలో 100 సీట్లు ఉన్నాయి. జిల్లాలో దుబ్బాక, మిరుదొడ్డి, ఇర్కోడ్, చిన్నకోడూర్, నంగునూర్, కొండపాక, గజ్వేల్, చేర్యాల, మద్దూర్, బెజ్జంకి, హుస్నాబాద్, కోహెడ, దౌల్తాబాద్ మండలాల్లో మోడల్ స్కూల్స్ ఉన్నాయి. 6వ తరగతిలో చేరాలనుకునే విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించి ఖాళీలను భర్తీ చేస్తారు. ఫిబ్రవరి 15వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించగా, ఏప్రిల్ 16న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ప్రవేశ పరీక్ష కోసం ఓసీ విద్యార్థులకు రూ.200, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు రూ.125 ఫీజు చెల్లించి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

పరీక్షా విధానం

6 తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 16న ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, 7 నుంచి 10వ తరగతి ప్రవేశాలకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారు. వంద మార్కుల ప్రశ్న పత్రం, తెలుగు, ఇంగ్లిష్ మీడియంలో ఉంటుంది. తెలుగు, గణితం, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, ఆంగ్లం పాఠ్యాంశాలల్లో ఒక్కోదాని నుంచి 25 ప్రశ్నలుంటాయి. 7 నుంచి 10వ తరగతులకు గణితం, సామాన్య, సాంఘిక శాస్త్రం, ఇంగ్లిష్ ఒక్కో దాని నుంచి 25 ప్రశ్నల చొప్పున మొత్తం వంద ప్రశ్నలు ఉంటాయి. ఆబ్జెక్టివ్ విధానంలో సాగే ఈ పరీక్ష రెండు గంటల సమయంలో పూర్తవుతుంది.

సద్వినియోగం చేసుకోవాలి



మోడల్ స్కూళ్లలో క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్నాం. ఆదర్శ పాఠశాలల్లో చేరాలనుకునే గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలి. ఉచిత విద్యతో పాటు ఏటా మెరుగైన ఫలితాలు సాధిస్తున్న ఆదర్శ పాఠశాలలో చేరి భవితను తీర్చి దిద్దుకోవాలి.

– సుప్రియ, ప్రిన్సిపాల్, లచ్చపేట

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మానకొండూర్ ఎమ్మెల్యే బాలకిషన్



చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే బాలకిషన్

బెజ్జంకి(సిద్దిపేట): పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. బెజ్జంకి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆయా గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి వివిధ పథకాలను అమలు చేస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం బెజ్జంకిలో నిర్మిస్తున్న అరుంధతి కల్యాణ మండపం పనులను పరిశీలించి, కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి, నాయకులు లక్ష్మణ్, శ్రీనివాస్‌గుప్తా, సంజీవరెడ్డి, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, రాజేశం, మొండయ్య, రాజిరెడ్డి, శేఖర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

చేర్యాల(సిద్దిపేట): పట్టణ కేంద్రానికి చెందిన బీర్ల పోచయ్యకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.24వేల చెక్కును శుక్రవారం బీఆర్ఎస్ యూత్ నాలుగు మండలాల ఇన్‌చార్జ్ శివగారి అంజయ్య అందజేశారు. జనగామ నియోజకవర్గ పరిధిలో అత్యధిక మంది బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి దక్కుతుందన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు యాట భిక్షపతి, పచ్చిమడ్ల సాయికిరణ్ ఉన్నారు.

ఆస్పత్రి ఆవరణలో వీధి దీపాలు



పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత

దుబ్బాకటౌన్: పట్టణంలోని వంద పడకల ఆస్పత్రి వద్ద రూ.10 లక్షలతో వీధి దీపాలు ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత తెలిపారు. శుక్రవారం కమిషనర్ గణేశ్ రెడ్డి, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్‌సింగ్‌తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆస్పత్రి వద్ద వీధి దీపాలు లేక రాత్రుళ్లు రోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సమస్యను ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి 12 వీధి దీపాలను ఏర్పాటు చేయాలని సూచించారని, త్వరలోనే వీటిని ఏర్పాటు చేస్తామని చైర్‌పర్సన్ పేర్కొన్నారు.

స్వయం సమృద్ధితో గ్రామీణ వికాసం



శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అప్పల ప్రసాద్

తొగుట(దుబ్బాక): స్వయం సమృద్ధితో గ్రామీణ వికాసం సాధ్యమవుతుందని సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ అన్నారు. మండలంలోని గోవర్ధనగిరి మదిర చిన్న ముత్యంపేట (పిట్టల వాడ)లో చేతన గ్రామీణ సేవా సమితి, సామాజిక సమరసత వేదికల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. దాతల సహకారంతో నాలుగు మిషన్లు అందజేశామని తెలిపారు. నిరుద్యోగ యువతులకు స్వయం ఉపాధిలో శిక్షణ అందించి ఆర్థికంగా నిలదొక్కుకునేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కుట్టు శిక్షణకు ప్రత్యేకంగా ట్రైనర్‌ను నియమించామని, కేంద్రాన్ని సద్వినియోగంచేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వేదిక రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు రుక్మిణి, వేదిక జిల్లా గౌరవ అధ్యక్షుడు డాక్టర్ అరవింద్ కుమార్, ఉపాధ్యక్షుడు వడ్ల రాజు, రాజశేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్ యాదగిరి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



క్రీడాకారులతో ఎంపీపీ మానస

హుస్నాబాద్‌రూరల్: గ్రామీణ యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంపీపీ లకావత్ మానస అన్నారు. శుక్రవారం వంగరామయ్యపల్లిలో క్రికెట్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా చదువు, క్రీడలపై దృష్టి సారించాలన్నారు. గ్రామీణ ప్రాంత పోటీలతో ప్రతిభను వెలికి తీయవచ్చని అన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే నిత్యం వ్యాయామం చేయాలని, యువత స్వచ్ఛందంగా పోటీలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సర్పంచ్ వంగ విజయలక్ష్మి, మార్కెట్ మాజీ చైర్మన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి ఉన్నారు.

చిన్నకోడూరు(సిద్దిపేట): మండలంలోని రామునిపట్లలో పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించే వాలీబాల్ మండల స్థాయి క్రీడలను శుక్రవారం సర్పంచ్ శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని, క్రీడలతో ఆరోగ్య పరిరక్షణ, మానసిక ఉల్లాసం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జ్యోతి, ఉప సర్పంచ్ పాల్గొన్నారు.

మర్కూక్(గజ్వేల్): గ్రామీణ క్రీడాకారులు ఆటల్లో రాణించి ప్రతిభ చాటాలని ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు కృష్ణయాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని దామరకుంట గ్రామంలో ఏకలవ్య కబడ్డీ క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందించారు. కబడ్డీ అసోసియేషన్ అనుబంధంతో దుద్దెడ కబడ్డీ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రీడలు నిర్వహించడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఏకలవ్య క్రీడాకారులు పాల్గొని ప్రతిభ చాటాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ గాయత్రి, కార్యదర్శి నరేంద్రబాబు, రమేష్, మహేష్, భిక్షపతి పాల్గొన్నారు.

'కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి'



గ్రామ కమిటీని ప్రకటిస్తున్న ధర్మయ్య

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలో కాంగ్రెస్ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని తంగళ్లపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా బోయిని స్వామి, ఉపాధ్యక్షుడిగా పులి రాజు, గడ్డం ఆంజనేయులు ప్రధాన కార్యదర్శిగా రాజమౌళి నియమించారు. గౌరవ అధ్యక్షుడిగా చంద్రయ్యను ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలకిషన్, శంకర్, రఫీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాణిక్ ఠాక్రేను కలిసిన నాయకులు



ఠాక్రేకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఖలీమొద్దీన్

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): టీపీసీసీ ఇన్‌చార్జ్ మానిక్ రావు ఠాక్రే, రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని శుక్రవారం రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు, మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ ఖలీమొద్దీన్ గాంధీ భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన ఠాక్రేకు పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పార్టీ పరిస్థితిపై వివరించినట్లు తెలిపారు.

అవార్డుల ప్రదానం



అవార్డు అందుకుంటున్న అశోక్, జానకిరాములు

బెజ్జంకి(సిద్దిపేట): సంక్రాంతి సందర్భంగా ఆర్కే సాంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో బెజ్జంకి మండలానికి చెందిన దోనె అశోక్ (సేవారంగం), డాక్టర్ జానకిరాములు వైద్యరత్న అవార్డులను అందించారు. ఆర్కే కళా సాంస్కృతిక ఫౌండర్ రంజిత్ చేతుల మీదుగా వీటిని అందుకున్నారు.

అలరిస్తున్న మల్లిక్ చిత్రం

దుబ్బాకటౌన్: సంక్రాంతి పండగ విశిష్టతను తెలిపేలా దుబ్బాకకు చెందిన చిత్రకారుడు కాముని మల్లిక్ వేసిన చిత్రం చూపరులను అలరిస్తోంది. సంక్రాంతి సమయంలో పల్లె వాతావరణానికి అద్దంపట్టేలా గంగిరెద్దు, వాకిళ్లలో గొబ్బెమ్మ, ముగ్గులు, గాలిపటాలతో చిన్నారుల సంబరాలు తదితర అంశాలతో కూడిన పేయింటింగ్ అందరిని ఆకట్టుకుంటుంది.

మల్లిక్ వేసిన పేయింటింగ్



అలరించిన ముగ్గుల పోటీలు



చిన్నకోడూర్: ఇబ్రహీంనగర్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు



సిద్దిపేటజోన్: ముగ్గులను పరిశీలిస్తున్న రాజనర్సు

చిన్నకోదూరు(సిద్దిపేట): మండలంలోని ఇబ్రహీంనగర్, రామునిపట్ల, అనంతసాగర్ గ్రామాల్లో పంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఎంపీడీఓ శ్రీనివాస్ పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుంటయ్య, ఏపీఎం మహిపాల్, సర్పంచ్‌లు సుభాశ్, శ్రీనివాస్, విజయ లింగం, ఎంపీటీసీ జ్యోతి పాల్గొన్నారు.

సిద్దిపేటజోన్: పట్టణంలోని 29 వార్డులో బీఆర్ఎస్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం సంక్రాంతి రంగవల్లి నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ముగ్గులు వేయగా, విజేతలకు మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, వైస్ చైర్మన్ కనకరాజు బహుమతులను అందజేశారు. కౌన్సిలర్లు రియాజ్, హర్షద్, రాజు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ములుగు(గజ్వేల్): సంక్రాంతి సందర్భంగా మండలంలోని క్షీరసాగర్‌లో ఎంపీటీసీ, కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొన్యాల మమత ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన సుమలతకు రూ.5వేలు, గాయత్రికి రూ.3వేలు, మౌనికకు రూ.2వేలు, అనితకు రూ.1,000 నగదు బహుమతి అందజేశారు.

'కంటి వెలుగు'పై అవగాహన



నంగునూరులో అవగాహన కల్పిస్తున్న దృశ్యం



అయినాపూర్‌లో సర్పంచ్ రమణారెడ్డి ఆధ్వర్యంలో..

నంగునూరు(సిద్దిపేట): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమానికి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని ఏఎంసీ చైర్మన్ సారయ్య అధికారులకు సూచించారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సర్పంచ్‌లు కుమారస్వామి, భిక్షపతి నాయక్, ఎంపీటీసీలు, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కొమురవెల్లి(సిద్దిపేట): రెండో విడత కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని అయినాపూర్ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి అన్నారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో వార్డుమెంబర్లు, గ్రామస్థాయి ఉద్యోగులతో సమావేశమై కంటి వెలుగు నిర్వహణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బంగారు బాలరాజు, వార్డు సభ్యులు నర్సింహులు, అఫ్జల్‌పాషా, ఏర్పుల కృష్ణ, సున్నం కనుకయ్య, కుక్కల అశోక్, తేలు ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

తొగుట(దుబ్బాక): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జప్తిలింగారెడ్డిపల్లి, కాన్గల్ గ్రామాల సర్పంచ్‌లు జ్యోతి, ప్రేమల చంద్రారెడ్డి కోరారు. శుక్రవారం ఆయా గ్రామసభ ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఏర్పాటు చేసే శిబిరాల్లో 18ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి, ఉప సర్పంచ్‌లు సరేష్, మల్లయ్య, కార్యదర్శులు, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సిద్దిపేటఅర్బన్: ఈనెల 18 నుంచి ప్రారంభమయ్యే కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచులు కోరారు. శుక్రవారం మండలంలోని ఎన్సాన్‌పల్లి, పొన్నాల, బొగ్గులోనిబండ, మిట్టపల్లి, మందపల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి కార్యక్రమంపై గ్రామస్తులకు వివరించారు. వైస్ ఎంపీపీ అల్లం ఎల్లం, సర్పంచులు రవీందర్‌గౌడ్, రేణుక, లతామాధురి, లక్ష్మి, కొమ్ము రాజయ్య, ఎంపీటీసీలు స్రవంతి, మమత, పంచాయతీ కార్యదర్శులు బాబు, రాజ్‌కుమార్, గీత తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకరూరల్: మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో శుక్రవారం కంటి వెలుగుపై ప్రజలకు అవగాహన కల్పించారు. సర్పంచ్ పోతనక రాజయ్య మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **దరఖాస్తుల స్వీకరణ**

గజ్వేల్‌రూరల్: గజ్వేల్ ప్రభుత్వాస్పత్రిలో ఒప్పంద పద్ధతిలో ఇద్దరు పిల్లల వైద్యుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సాయికిరణ్ తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ధ్రువీకరణ పత్రం, సర్టిఫికెట్ కాపీలను జతచేసి గజ్వేల్ ప్రభుత్వాస్పత్రి ప్రధాన కార్యాలయంలో ఈనెల 23న ఉదయం 11 నుంచి సాయంత్రం 4గంటల మధ్య సమర్పించాలన్నారు.

◆ **ఆర్థిక సాయం**

చిన్నకోదూరు(సిద్దిపేట): మండలంలోని పెద్దకోదూరు గ్రామంలో ఇటీవల మృతిచెందిన భవన నిర్మాణ కార్మికుడు ఆలేటి రాజు కుటుంబాన్ని భవన నిర్మాణ రంగ కార్మికులు శుక్రవారం పరామర్శించారు. మృతుడి భార్యకు రూ.7 వేల ఆర్థిక సాయం అందించారు. క్యాక్రమంలో సంఘం నాయకులు చెరుకు నారాయణ, రాజు, చంద్రం, మల్లేశం, యాదగిరి, రవి, ఎల్లం పాల్గొన్నారు.

చేర్యాల(సిద్దిపేట): మండలంలోని నాగపురి గ్రామంలో అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందిన ఐలాపురం లక్ష్మయ్య కుటుంబాన్ని ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ పరామర్శించారు. రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. ఆయనతో నల్లపోచమ్మ ఆలయ చైర్మన్ బండకింది సత్యనారాయణ, బీఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షుడు స్వామి, ఆలయ వైస్ చైర్మన్ నర్సింహులు, నాయకులు నవీన్, చంద్రం, శ్రీకాంత్, వార్డ్ సభ్యుడు నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

◆ **నేడు గోదా కల్యాణం**

గజ్వేల్‌రూరల్: గజ్వేల్ పట్టణంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం శ్రీగోదా రంగనాయకస్వామి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన పూజారి శేషం శ్రీనివాసాచారి తెలిపారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం 6గంటల నుంచి అమరవాది వెంకట నర్సింహాచారి స్వామి ఆధ్వర్యంలో గోదాదేవి వైభవం, శ్రీగోదా రంగనాథస్వామి కల్యాణం, ప్రవచన కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. అనంతరం ప్రసాద వితరణ ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

◆ **15న కోహెడలో ..**

కోహెడ(హుస్నాబాద్): మండలంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో గోదా సమేత శ్రీరంగనాయకుల కల్యాణోత్సవం ఈ నెల15 నిర్వహిస్తున్నట్లు ఆలయం అర్చకుడు డాక్టర్ కేపీఆర్ శర్మ తెలిపారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా నెల రోజుల తిరుప్పావై పాశురపఠన సేవా దీక్ష వ్రతాచరణ పూర్తయిన సందర్భంగా కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు.

◆ **నేడు తిరువాభరణ శోభ యాత్ర**

హుస్నాబాద్: పట్టణంలో అయ్యప్ప స్వామి తిరువాభరణ శోభ యాత్ర శనివారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్ తెలిపారు. మకర జ్యోతి సందర్భంగా పట్టణంలోని అయ్యప్ప స్వామి వారి స్వర్ణ ఆభరణాలతో శోభాయాత్ర నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10.30 గంటలకు భవాని సహిత మరకత లింగేశ్వర స్వామి ఆలయం నుంచి అయ్యప్ప ఆలయం వరకు శోభాయాత్ర ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

◆ **నేడు తొగుటలో ఎమ్మెల్యే పర్యటన**

తొగుట(దుబ్బాక): దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు శనివారం మండలంలో పర్యటిస్తారని బీజేపీ మండల అధ్యక్షుడు, ఉతక్కాపూర్ సర్పంచ్ చిక్కుడు చంద్రం తెలిపారు. ఉదయం 11 గంటలకు పెద్ద మాసాన్‌పల్లి, ఎల్లారెడ్డిపేట, తుక్కాపూర్, గుడికందుల, కాన్గల్, లింగాపూర్ గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంచేయాలని కోరారు.

◆ **'ఖమ్మం సభతో సత్తా చాటుతాం'**

గజ్వేల్: ఈ నెల 18న ఖమ్మంలో నిర్వహించే సీఎం సభతో బీఆర్ఎస్ సత్తా చాటుతామని బీఆర్ఎస్ మర్కూక్, కొండపాక, గజ్వేల్ మండలశాఖ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, నూనెకుమార్‌యాదవ్, బెండె మధు తెలిపారు. శుక్రవారం గజ్వేల్‌లో విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలను దోచుకుంటూ కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. దూర దృష్టితో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో పయనింపజేస్తున్న సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అన్ని రాష్ట్రాల్లో సత్తా చాటేలా కార్యాచరణను ప్రకటించనున్నారని పేర్కొన్నారు. ప్రజల మద్దతుతో ముందుకు సాగుతామన్నారు.

◆ **క్షీరాభిషేకం**



చిన్నకోదూరు: క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

చిన్నకోదూరు(సిద్దిపేట): మండలంలోని చర్లఅంకిరెడ్డిపల్లి నుంచి సికింద్లాపూర్ బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.3.62 కోట్లు మంజూరు చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కొండం వనిత, సర్పంచ్ స్వర్ణలత ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు.

సిద్దిపేటరూరల్: నారాయణరావుపేట మండలం స్వయంభు బుగ్గ రాజరాజేశ్వరి స్వామి ఆలయం నుంచి బంజేరుపల్లి వరకు రోడ్డు నిర్మాణానికి రూ.కోటి 50లక్షలు మంజూరు చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలకృష్ణ, వైస్ ఎంపీపీ సంతోష్, ఆలయ కమిటీ చైర్మన్ పూసల కిషన్, డైరెక్టర్లు చల్ల సంతోష్ రెడ్డి, పోతుల శ్రీనివాస్, రఘుపతి రెడ్డి, ఆకులభాస్కర్, బాలేష్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లయ్య, మండల యూత్ అధ్యక్షుడు దీకొండ భాస్కర్, నాయకుడు ఎల్లారెడ్డి, సర్పంచులు మాస శశియాదగిరి, కొంగరి నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ కార్యాలయంలో..

జెడ్పీటీసీ శ్రీహరి గౌడ్, ఎంపీపీ శ్రీదేవి ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. మండల అధ్యక్షుడు ఎర్ర యాదయ్య, రైతు బంధు కో ఆర్డినేటర్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

◆ **వెదసాగుతో అధిక లాభాలు**

మర్కూక్(గజ్వేల్): వెదసాగుతో అధిక లాభాలు పొందవచ్చని ఏఓ నాగేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మర్కూక్ గ్రామంలో వెదసాగుపై రైతులకు అవగాహన కల్పించారు. వెదసాగులో వరి పంట నాటేస్తే పెట్టుబడి తక్కువ కావడమే కాకుండా దిగుబడి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏఈఓ, రైతులు తదితరులు పాల్గొన్నారు.